



## పండగ తర్వాతే.. పుర రిజర్వేషన్లు..! 5

www.aakshitha.com

People's voice

అక్షిత

AKSHITHA NATIONAL DAILY

జాతీయ దినపత్రిక

తెలంగాణ దిక్సూచి

గురువారం | 15 | జనవరి | 2026 | పేజీలు: 08






## పల్లె, పట్నం ప్రగతితోనే

# అందరికి సంక్రాంతి



**వరి వేస్తే సిరి**

**కొత్తకోటలో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**పేదల సంక్షేమమే ధ్యేయం**

**మంత్రులు కోమటిరెడ్డి, వాకిటి శ్రీహరి**

దేవరకద్ర, అక్షిత న్యూస్ : దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మున్సిపాలిటీ పరిధిలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన రాష్ట్రం క్రీడా శాఖ ..మిగతా 2లో



### 'శాతవాహన'కు శాశ్వత

## హాల్టింగ్ కల్పించాలి

**నెక్కొండ రైల్వే స్టేషనే ప్రధాన ఆధారం** 8

**ఎంపీ బలరాం నాయక్‌కు టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి వినతి**

**త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఎంపీ హామీ**





## శైవ క్షేత్రంలో కొండా సురేఖ

### పూర్ణకుంభంతో స్వాగతం మంత్రి కొండ సురేఖ

వరంగల్, అక్షిత బ్యూరో: భోగి పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం హన్మకొండ జిల్లా ఐనవోలు మండల కేంద్రంలో ఉన్న ప్రసిద్ధ శైవక్షేత్రం ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ, పర్యావరణ శాఖల మంత్రి కొండ సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.బ్రహ్మోత్సవాలకు హాజరైన మంత్రి కొండ సురేఖకు ఆలయ అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి ..మిగతా 2లో

### సిరిసంపదలతో

## తులతూగాలి

**రైతుల పండుగ సంక్రాంతి**

**కాంగ్రెస్ మంత్రుల చెడు ఆలోచనలు భోగి మంటల్లో కాలిపోవాలి** 6

**మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి**



## రిటైర్డ్,నూతన ఎంఈఓలకు ఘన సన్మానం



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాల మండల కేంద్రంలోని విద్యా కార్యాలయంలో ఇటీవల నూతన విచ్చేసిన మండల విద్యాధికారి బైర నరేందర్, విశ్రాంతి మండల విద్యాధికారి రచ్చ కిష్టయ్య లను బుధవారం సామాజిక సేవకులు మల్యాల వేణుమోహన్ గుప్తా, సిపిఐ నాయకులు అందె అశోక్, కత్తుల భాస్కర్ రెడ్డి,తుమ్మలపల్లి అనిల్ కలిసి ఘనంగా శాలువాతో ఘనంగా సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసినారు. ఈ సందర్భంగా మల్యాల వేణు మోహన్ గుప్తా, అందె అశోకు మాట్లాడుతూ వారి సేవలు వెలకట్టలేనివి అని వారి సేవలను కొనియాడారు.

## నర్సంపేట పట్టణ అభివృద్ధే లక్ష్యం

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

**రూ. 4.50 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్ల ప్రారంభం**





**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:** నర్సంపేట పట్టణ సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. పట్టణంలోని 1 నుంచి 9 వార్డుల్లో రూ. 4.50 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను ఎంపీ పోరిక బలరాం నాయక్ తో కలిసి ఆయన ప్రారంభించారు.

?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణాభివృద్ధికి ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం రూ. 80 కోట్లు మంజూరు చేసిందని, ఈ నిధులతో వివిధ పనులు చేపట్టినట్లు తెలిపారు. పట్టణంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తామని చెప్పారు. వచ్చే వర్షాకాలం కంటే ముందుగానే ఈ పనులన్నీ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కేవలం రోడ్లు, డ్రైనేజీలే కాకుండా పార్కులు, జంక్షన్ల అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లె, పట్నం ప్రగతితోనే అందరికి సంక్రాంతి

**మొదటి పేజీ తరువాయి...**



మంత్రి వాకిటి శ్రీహరి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలుపుతూ గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందితేనే అందరికీ పండగ అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నదని కానీ ప్రజా



ప్రభుత్వం వచ్చాక వరి వేస్తే సిరి అని నిరూపించామన్నారు. మన రైతులు పండించిన వడ్లను బియ్యంగా మార్చి ప్రతీ పేదవాడికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం రేషన్ షాపుల ద్వారా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. బీద,బడుగు, బలహీన వర్గాల గురించి ఆలోచించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఉచిత కరెంటు బిల్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంటి అనేక సంక్షేమ పథకాలను ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిందని చెప్పారు.

మొన్న జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీ సర్పంచ్లను గెలిపించిన విధంగానే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అన్ని మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసే దిశగా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శైవ క్షేత్రంలో కొండా సురేఖ

**మొదటి పేజీ తరువాయి...**

శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు మంత్రి, ఎమ్మెల్యేలకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు. తీర్థ?ప్రసాదాలు సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యేలు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, వైద్య సేవలు, భద్రత వంటి మౌలిక





వసతులు సమృద్ధిగా అందుతున్నాయా లేదా అని భక్తులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు.అలాగే ఐనవోలు జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్ను మంత్రి కొండ సురేఖ, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు బస్సులో ప్రయాణించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఆలయ కమిటీ ఛైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, ఆలయ ఈవో సుధాకర్, కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోతిలాల్ కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం

**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** నెక్కొండ మండలం బంజరుపల్లి ధర్మ తండాకు చెందిన బోడ మోతిలాల్ (భార్య సారంగి) ఇటీవల అనారోగ్యంతో మరణించారు. బుధవారం నిర్వహించిన మోతిలాల్ దశదినకర్మ కార్యక్రమానికి బంజరుపల్లి సర్పంచ్ భూక్య రమేష్ హాజరై నివాళులర్పించారు. ఈ సందర్భంగా



బాధిత కుటుంబానికి సర్పంచ్ 5,000 రూపాయల నగదు మరియు 25 కేజీల బియ్యాన్ని ఆర్థిక సాయంగా అందజేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు.

కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర సుజాత రాజు, వార్డు సభ్యులు వెంకటేశ్వర్లు తీర్యాల్, స్వాతి అనిల్, మౌనిక రాజకుమార్, నాయకులు స్వామి, నరేష్, విక్రమ్, బాబు, క్రాంతి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి జహంగీర్ పీర్ దర్గా ఉర్సు ఉత్సవాలు

**గంధం ఊరేగింపుతో ప్రారంభం కానున్న వేడుకలు**

**హాజరు కానున్న ప్రజాప్రతినిధులు**



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : కుల మతాలకతీతంగా మతసామరస్యానికి చిహ్నంగా పేరొందిన ఖ్యాతిగాంచిన రంగారెడ్డి జిల్లా జహంగీర్ పీర్ దర్గాలో రేపటి నుండి మూడు రోజులపాటు ఉరుసు ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి..హజ్రత్ జహంగీర్ పీర్ దర్గా మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తోంది. ఆధ్యాత్మికతతో పాటు ఆహ్లాదాన్ని పంచుతోంది. సాధారణ రోజుల్లోనే కాకుండా ఏడాదికోసారి మకర సంక్రాంతి తర్వాత నిర్వహించే ఉర్సుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి బాబాను దర్శించుకుంటారు. ఇక్కడే వంటావార్పు చేసి బాబాకు నైవేద్యాలను సమర్పిస్తారు.

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం జహంగీర్ పీర్ దర్గా ప్రతి సంవత్సరం జరిగే ఉర్సు ఉత్సవాలు గురువారం ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలు 3 రోజుల పాటు వైభవంగా కొనసాగనున్నాయి. చుట్టుపక్కల ప్రాంతాలతో పాటు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నలుమూలల నుంచి హిందూ, ముస్లింలు వేడుకలకు హాజరు కానున్నారు.ఇందుకు ఉర్సు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ముమ్మర ఏర్పాట్లు చేశారు. దర్గాను ప్రత్యేక అలంకరణతో ముస్తాబు చేశారు.

**ఉర్సు ఉత్సవాలు ఇలా...**

ఈ నెల 15, 16న ప్రారంభమయ్యే ఉర్సు ఉత్సవాలు అధికారికంగా 3 రోజులు కొనసాగినప్పటికీ ఉర్సు సందడి కొనసాగనుంది.. తొలి రోజు జహంగీర్ పీర్ దర్గా లో మసీదులో ప్రత్యేక ప్రార్ధన చేసి సాయంత్రం 5.30 ని.లకు గంధంతో ఊరేగింపు ప్రారంభిస్తారు. తొలి రోజు గంధం కార్యక్రమం,16 వ తేదీన దర్గా వద్ద దీపాల వెలిగింపు కార్యక్రమం ప్రతి రోజు రాత్రి ముస్లిం మత గురువులు ఖురాన్ సందేశాన్ని వినిపిస్తారు. గుర్సు ఉత్సవాలకు రాష్ట్రం తో పాటు దేశం నలుమూలల నుండి వేలాది మంది విచ్చేస్తుంటారు

# ఘనంగా శ్రీ క్షేత్రగిరి వేంకటేశ్వర స్వామి కళ్యాణం

**ఆలయంలో 16వ వరకు జాతర మహోత్సవాలు**



మేడ్చల్, అక్షిత ప్రతినిధి : ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని ఘనాపూర్ గ్రామంలో వెలసిన శ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయ వార్షిక జాతరోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శ్రీ వేంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామి వారి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. స్వామి కళ్యాణంలో రాజబొల్లారం గ్రామ మాజీ సర్పంచ్ దేశం నారాయణ గౌడ్, రాజబొల్లారం గ్రామస్తులు మాలోత్ రాజు, దీపక్ లు పాల్గొన్నారు. మాలోత్ రాజు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. స్వామి వారి కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ఈ నెల 12 నుండి 16 వరకు జాతర ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. బుధవారం స్వామి కళ్యాణం తో పాటు సాయంత్రం కుంకుమార్చన కార్యక్రమం ఉంటుందన్నారు. 15న స్వామివారి సామూహిక కళ్యాణము, కుంకుమార్చన, 16న జాతర నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి యేడు సంక్రాంతి పర్వదినాన శ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి వారి జాతర మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జాతరలో మేడ్చల్ జిల్లా నుండే కాకుండ చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజలు స్వామి దర్శనానికి వస్తారని చెప్పారు.

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**పట్ట పగలు చోరీలు చేసే పశ్చిమ బెంగాల్ గ్యాంగ్**

**15 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం**

**16లక్షల సొత్తు రికవరీ చేసిన సీసీఎస్, కేయు పోలీసులు**





వరంగల్, అక్షిత బ్యూరో: పట్ట పగలు దొంగతనాలు చేసే పశ్చిమ బెంగాల్ కు చెందిన అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను సీసీఎస్, కేయుసి పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుండి 16 లక్షల విలువ చేసే15 తులాల బంగారు నగలు, ఐదున్నర తులాల వెండి నగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ముర్షీదాబాద్ జిల్లా, బేలదంగా తాలూకా,ముజ్ పార గ్రామంకు చెందిన ఫెరోజ్ షేక్ (37), సుక్ చంద్(33), యామీన్ (36) ముగ్గురు దొంగల ముఠా దొంగతనాలకు పాల్పడట్టు పోలీసులు గుర్తించారు. ముగ్గురు గ్యాంగ్ లో ప్రధాన నిందితుడైన ఫెరోజ్ షేక్ అనే నిందితుడు ప్రస్తుతం పరారీలో ఉన్నాడు.

నిందితులైన ముగ్గురు త్రిమూర్తులు మద్యం, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడ్డారు. వారి జల్సాల కోసం సులువుగా డబ్బులు సంపాదించడానికి పట్ట పగలు తాళాలు వేసి ఉన్న ఇళ్ళను ఎంచుకొని తాళాలు పగలగొట్టి బంగారు, వెండి నగలు దొంగలించి వాటిని అమ్ముకొని జల్సాలు చేస్తున్నారు.

పశ్చిమ బెంగాల్ స్టం, ముర్షీదాబాద్ జిల్లా బేలదంగా తాలూకా, ముజ్ పార గ్రామంకు చెందిన కేటుగాళ్ళు ఇప్పటి వరకు రాజస్థాన్, ఆంధ్రా, ఒడిస్సా, మహారాష్ట్ర స్టేట్స్ లలో దొంగతనాలకు పాల్పడ్డారు. ఈ ఘరానా దొంగల గ్యాంగ్ ను పశ్చిమ బెంగాల్, ఆంధ్రా, మహారాష్ట్ర పోలీసులు గతంలో అరెస్టులు చేసి జైలుకు పంపించారు. కానీ నిందితులు తమ నేర ప్రవృత్తిని మార్చు కోలేదు. రెండు నెలల క్రితం నిందితులను పశ్చిమ బెంగాల్ రాష్ట్రం ముజ్ పార పోలీసులు అరెస్ట్ చేయగా రెండు నెలల పాటు జైలు జీవితం గడిపి తిరిగి బయటకు వచ్చిన తర్వాత నిందితులు మళ్ళీ ముఠాగా ఏర్పడి తెలంగాణలో దొంగతనాలు చేయాలని పథకం వేసుకొన్నారు. వారి పథకం ప్రకారం నిందితులు పశ్చిమ బెంగాల్ రాష్ట్రం నుండి హన్మకొండకు 2025 డిసెంబర్ 17 న వచ్చారు. కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏరియాలలో ముందుగా రెక్కీ నిర్వహించి ఆ తర్వాత చోరీలకు తెగబడే వారు. ముగ్గురు దొంగల ముఠా ముందుగా పరిమళ కాలనీ, సప్తగిరి కాలనీలలోని రెండు ఇళ్ళ తాళాలు పగలగొట్టి బంగారు, వెండి నగలతో పాటు నగదు మొత్తాలను దొంగలించుకుపోయారు. తరువాత మళ్ళీ డిసెంబర్ చివరలో హన్మకొండకు వచ్చి దొంగతనాలు చేయడానికి ప్రయత్నించారు. కానీ తిరిగి దొంగతనాలు చేసే అవకాశం దొరక్క తిరిగి వెళ్ళి పోయారు.

ఆ తర్వాత ఇంకోసారి 2026 జనవరి 10న,హన్మకొండకు వచ్చారు. మధ్యాహ్నం వేళ హన్మకొండ లోని గోపాలపురం, శివసాయి కాలనీలలో ఒక ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోని బీరువాలో గల సుమారు 15 తులాల బంగారు నగలు, 5 తులాల వెండి నగలు, కొంత నగదు దొంగిలించుకు పోయారు. వరుస చోరీలకు పాల్పడుతున్న ముఠా ఆగడాలకు ?వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సెంట్రల్ జోన్ డిసిపి దారా కవిత పర్యవేక్షణలో అడిషనల్ డిసిపి క్రైమ్ బాలస్వామి, క్రైమ్ ఏసీపీ సదయ్య, హన్మకొండ ఇంచార్జ్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డిల ఆధ్వర్యం లో స్పెషల్ టీంలను ఏర్పాటు చేశారు.ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞాన సహాయంతో నేరస్థుల వివరాలను సేకరించి వారి ఆచూకీ కోసం ఆరా తీస్తున్నారు. సరిగ్గా అదే క్రమంలో నిందితులు మళ్ళీ దొంగతనాలు చేయడానికై కేయుసి జంక్షన్ దగ్గరకు వచ్చి ఉన్నారనే పక్క సమాచారం మేరకు కేయుసి,సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా కేయుసి జంక్షన్లో వాహనాలు తనిఖీలు చేస్తుండగా పట్టుబడ్డారు.

నిందితులు పోలీసులను చూసి పారిపోతున్న క్రమంలో వారిని పట్టుకొని విచారించగా వారు చేసిన దొంగతనాల గురించి అంగీకరించారు.వారి నుండి సుమారు 15 తులాల బంగారు నగలను, 5 తులాల వెండి నగలను, నిందితులకు చెందిన సంబందించిన రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొన్నారు. దొంగతనాలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన సీసీఎస్ ఇన్స్ పెక్టర్ రామకృష్ణ, కేయుసి ఇన్స్ పెక్టర్ సుంకరి. రవి కుమార్, ఐటి కోర్ టీం ఏఏఓ మహ్మద్ సల్మాన్ పాషా, సీసీఎస్ ఎస్సైలు రాజ్ కుమార్, సాయి ప్రసన్న కుమార్, శ్రీనివాస రాజు, హెడ్ కానిస్టేబుల్స్ మహేశ్వర్, జంపయ్య, కానిస్టేబుల్స్ మధుకర్,చంద్రశేఖర్, రాములు, ఉపేందర్, వంశీ, విశ్వేశ్వర్, వినోద్ లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

# వాలీబాల్ టోర్నమెంట్ బహుమతుల పంపిణీ



చేర్యాల అక్షిత ప్రతినిధి: సంక్రాంతి వేడుకలు సందర్భంగా చేర్యాల యూత్ కాంగ్రెస్ జిల్లాస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, సిద్దిపేట జిల్లా డిసిసి అధ్యక్షులు తూముకుంట ఆంక్ష రెడ్డి హాజరై గెలుపొందిన వారికి బహుమతులను పంపిణీ చేయగా గజ్వేల్ టీం1వ బహుమతిని, సిద్దిపేట టీం 2వ బహుమతిని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కొమురెల్లి దేవస్థానం చైర్మన్ గంగం నరసింహారెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మెరుగు కృష్ణ, మాజీ మార్కెట్ చైర్మన్ పూర్మ ఆగం రెడ్డి, పట్టణ అధ్యక్షులు దాసరి క్రాంతి, మండల అధ్యక్షులు కొమ్ము రవి , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజ మల్లేశం, పట్టణ మహిళా అధ్యక్షురాలు వంగ జయప్రద,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బందిగ రాకేష్ కృష్ణన్, సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్,జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి అందె నాని, అసెంబ్లీ సెక్రటరీ అల్లం రవి, మండల అధ్యక్షులు భూమని బాలరాజు, సర్పంచ్ లు రమేష్, కొమురయ్య, యాదగిరి, మండల యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గోదా రంగనాయక స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా కళ్యాణం



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** శ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయంలో అత్యంత వైభవంగా కళ్యాణం జరిగింది. బుధవారం షాద్ నగర్ నియోజకవర్గంలోని మొగిలిగిద్ద గ్రామంలో శ్రీ గోదా రంగనాయక స్వామి దేవాలయంలో శ్రీ గోదా రంగనాథులల కళ్యాణం అత్యంత వైభవంగా కనువిందుగా వేలాదిమంది భక్తుల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. స్వామివారి కళ్యాణం ఆలయ ధర్మకర్తలు ఎస్ టి ఎస్ పురుషోత్తమాచార్యులు, ఎస్ టి ఎస్ కేశవాచార్యులు ,ఎస్ టి ఎస్ రాజగోపాలచార్యులు, ఎస్ టి ఎస్ గోపీనాథ చార్యులు, రంగనాథ చార్యులు, శేషాద్రి చార్యులు, శ్రీనివాస్, వి నరసింహ చార్యులు ,ప్రాణేష్ , ఈవో శివకుమార్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గ్రామపంచాయతీ సభ్యులు గ్రామస్తులు గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** గంగిరెద్దుల విన్యాసాలు.. రంగురంగుల ముగ్గులు మధ్య సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. ఏ ఇంటి ముందు చూసిన రంగురంగుల ముగ్గులతో సంక్రాంతి సంబరాలు ముచ్చట కొలిపాయి. రంగారెడ్డి జిల్లా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంతో పాటు గ్రామాలలో భోగి వేడుకలు కనుల పండుగగా సాగాయి ఈ వేడుకలలో కొత్తగా గెలిచిన సర్పంచులు తమ సంతోషాన్ని చాటుకున్నారు చాటుకున్నారు పట్టణంలోని ఎమ్మెల్యే శంకర్ ఇంటి వద్ద గంగిరెద్దులతో తన సంతోషాన్ని చాటుకున్నారు.

## శ్రీ బాలాజీ రామకృష్ణ (వెంకటేశ్వర స్వామి) కళ్యాణ పత్రిక ఆవిష్కరణ



**చౌటుప్పల్,అక్షిత ప్రతినిధి:** చౌటుప్పల్‌లోని వలిగొండ రోడ్ లో గల శ్రీ అలివేలు,పద్మావతి సమేత శ్రీ బాలాజీ రామకృష్ణ వెంకటేశ్వర స్వామి వార్ల రజతోత్సవం కళ్యాణ పత్రికను ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా అధ్యక్షులు నాగిళ్ళ రామచంద్రం మాట్లాడుతూ స్వామి వారి దయతో రజతోత్సవ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి,ఊదరి శ్యామ్,ఉప్కగుల శ్రీను,చింతల దామోదర్ రెడ్డి,బత్తుల శ్రీశైలం,గుజ్జుల సురేందర్ రెడ్డి,మంచికంటి భాస్కర్ గుప్తా,ఆరుట్ల లింగస్వామి,కాసుల వెంకటేష్,తొర్పునూరి మల్లేష్,నల్ల పర్వతాలు,గణేష్, నకరకంటి శ్రీశైలం,ఊదరి మారయ్య,యాదయ్య,చేవగోని మహేష్,గంగిరెడ్డి నాగలక్ష్మి,జక్కర్తి శేఖర్,గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అర్చకులు సంతోష్ లు పాల్గొన్నారు

# ఉత్సాహంగా ముగ్గుల పోటీలు..

### చిన్నారులకు పతంగుల పంపిణీ..

### మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్



**భువనగిరి/ అక్షిత న్యూస్:** సంక్రాంతి పండుగ సందర్భంగా భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు 9వ వార్డు సభ్యులు మైలారం నగ్మా- వెంకటేష్ అధ్వర్యంలో ముగ్గుల పోటీలతో పాటు పతంగుల పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు, యువతి, యువకులు, చిన్నారులు హాజరయ్యారు. భారిగా తరలి వచ్చిన మహిళలు ఉత్తేజంతో ముగ్గులు వేయడంతో పాటు ..యువత ఉత్సాహంగా పతంగులను ఎగుర వేశారు. ఈ పోటిలో మహిళలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా బర్రె జహంగీర్ భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పతంగుల పోటీలతో యువకులు, చిన్నారుల్లో ఉత్సాహం నెలకొందని అలాగే ముగ్గుల



పోటీలతో మహిళలు ఉత్తేజంతో ముగ్గులు వేయడంతో గ్రామానికి కొత్త కలవచ్చి సందడిగా మారుతుందని ఆయన అన్నారు. యువతను ప్రోత్సహించడానికి తెలుగు ప్రజల పండుగలలో అత్యంత విశిష్టమైన భోగి, సంక్రాంతి, మకర సంక్రాంతి పర్వదినాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకొని వ్యవసాయ రంగ అభివృద్ధికి అనేక సంస్కరణలు అమలు చేస్తోందని, రైతులు ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకునేలా చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు.సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో ఆనందంగా వేడుకలు జరుపుకుంటూ, సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.పేదలు, రైతుల, కార్మికుల జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని భోగి, సంక్రాంతి, మకర సంక్రాంతి పర్వదినాలు ప్రతి ఇంటా ఆనందాన్ని, ఐక్యతను, శ్రేయస్సును నింపాలని కోరుకుంటూ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పోటీలను నిర్వహించచామని మాజీ ఉప సర్పంచ్ మైలారం వెంకటేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాయపురం సురేష్ ఉపసర్పంచ్ వెలిశాల మురళి, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు గోగు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఎంపీటీసీ గుణగంట్ల కల్పన శ్రీనివాస్, వార్డు సభ్యులు బొల్లపల్లి అశోక్,నోముల జ్యోతి వెంకటేష్,గడుగు నరేష్, ఎనగండ్ల సుధాకర్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు,ఎండి కరీం తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏపూరి సత్యరాజ్ మాదిగ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### ముగ్గులు సాంప్రదాయాలకు ప్రతీకలు

### డాక్టర్ వంగవీటి కళ్యాణి అంబరీష్





**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ పట్టణంలోని 34వ వార్డులో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజ్ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళ్యాణి మల్టీ స్పెషాలిటీ డెంటల్ ఆసుపత్రి డాక్టర్ వంగవీటి కళ్యాణి అంబరీష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణి అంబరీష్ , ఏపూరి సత్యరాజ్ మాదిగ లు మాట్లాడుతూ మహిళలు వేసిన ముగ్గులు సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచాయన్నారు.

అందరు కలిసి ఒకే చోట ముగ్గులు వేయడం వల్ల మానవసంబంధాల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు.ఇలాంటి పోటీలు నిర్వహించడం వల్ల మనదేశ నాగరికత, సంస్కృతిని కాపాడుకోవచ్చని తెలిపారు.తెలుగు వారికి సంక్రాంతి పండుగ పెద్ద పండుగ అని రంగుల ముగ్గుల రూపంలో మన తెలుగు సంస్కృతి చాటి చెప్పేదే ఈ ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కుడుముల శ్రీను, కాంపాటి ఉపేందర్, సిద్దెల రాంబాబు, కుడుముల రమ, ఏపూరి వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 18న సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** జనవరి 18న ఖమ్మం జిల్లాలో సీఎం పర్యటన ఉన్న నేపథ్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు.జిల్లా ఇంచార్జి కలెక్టర్, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి లతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ కూసుమంచి పరిధిలో శంకుస్థాపన ప్రారంభోత్సవాలు ఇతర కార్యక్రమాల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనవరి 18న ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నర్సింగ్ కళాశాల ప్రక్కన హెలీ ప్యాడ్ ను డిజిసిఏ స్టాండర్డ్ ప్రకారం ఏర్పాటు చేయాలని అక్కడ ఫైర్ వాహనం సిద్ధంగా ఉంచాలని అన్నారు.సీఎం పర్యటనకు కట్టుదిట్టమైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. వైద్యులతో కూడిన బృందాన్ని ప్రోటోకాల్ ప్రకారం 108 వాహనంతో సహా ముఖ్యమంత్రి కాన్వాయ్ లో ఉంచే విధంగా సిద్ధం చేయాలని అన్నారు.ముఖ్యమంత్రి కాన్వాయ్ కోసం మంచి వాహనాలను ఎంపిక చేయాలని ఇంచార్జ్ కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లాలో చేస్తున్న కార్యక్రమ వివరాలను శాఖల వారీగా అందించేందుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సిద్ధం చేసుకోవాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ వెంట ఏదులాపురం మునిసిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ఇరిగేషన్ ఆర్ అండ్ బి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పండగ తర్వాతే.. పుర రిజర్వేషన్లు..!

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** మున్సిపాలిటీల రిజర్వేషన్లు సంక్రాంతి పండగ తర్వాతే ఉండవచ్చు అని అధికారులు అంటున్నారు. ఇప్పటికే మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాను అధికారులు ప్రకటించారు. ఈ నేపథ్యంలో పోటీ చేయాలి అన్న ఆలోచనలలో ఉన్న ఆశావాహులతో పాటు.. ముఖ్య నాయకులు.. కార్యకర్తలు తమ దృష్టిని రిజర్వేషన్ల వైపు సారించారు. రిజర్వేషన్లు ఏ క్షణానైనా ఖరారు కావచ్చు అని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఆశావాహులంతా రిజర్వేషన్ల అంశంపై ఆరా తీస్తున్నారు. అధికారులు రిజర్వేషన్లకు సంబంధించిన వివరాలను సిద్ధంగా ఉంచుకున్నారు. ఉన్నత అధికారులు ఏ క్షణాన







ఆదేశించిన రిజర్వేషన్లను ప్రకటించేందుకు సిద్ధంగా ఉన్నారు. కాగా సంక్రాంతి తర్వాతే రిజర్వేషన్ల ఖరారు.. ఆ తర్వాత షెడ్యూలు విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి అని అధికారులు అంటున్నారు.

**ఆశావాహులలో ఉత్కంఠ..**

ఎన్నికలకు సంబంధించి పోటీ చేసే ఆలోచనలలో ఉన్న వారిలో ఉత్కంఠ నెలకొన్నది. మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల రిజర్వేషన్లను బట్టి తమకు పోటీ చేసే అవకాశం లభిస్తుందా.. లేదా..!? అన్న అంశాలపై జోరుగా చర్చలు జరుపుతున్నారు. కొంతమంది ఆశావాహులు రిజర్వేషన్లు తమకు అనుకూలంగా ఉండే విధంగా చూడాలని ఎమ్మెల్యేలపై ఒత్తిడి పెంచుకున్నట్లు సమాచారం. తమ చేతిలో ఏమీ లేదు అని జనాభా ప్రాతిపదికన అధికారులే రిజర్వేషన్లు ఖరారు చేస్తారు అని ఎమ్మెల్యేలు చెబుతున్నట్లు తెలుస్తోంది.

## కన్నుల పండుగగా ముగ్గుల పోటీలు




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** దామా సేవా ఫౌండేషన్ ఫౌండర్ దామా స్వరూప కోటేశ్వరరావు ఆధ్వర్యంలో 13 వ డివిజన్ శ్రీనగర్ కాలనీలో సంక్రాంతి ముగ్గుల పోటీ కన్నుల పండుగగా నిర్వహించారు. రెండు వందల మందికి పైగా మహిళలు ఈ పోటీల్లో పాల్గొన్నారు.పోటీలో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందించారు.

మొదట ద్వితీయ తృతీయ బహుమతులతో పాటు ముగ్గు వేసిన ప్రతి ఒక్కరికి బహుమతులు ఇవ్వడం జరిగింది 20 సంవత్సరాలుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తు అవార్డు లు కూడా తీసుకోవడం జరిగింది సేవా కార్యక్రమంలో భాగంగానే ముగ్గుల పోటీ నిర్వహించారు

అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలియజేశారు ఇలాగే ప్రతి సంవత్సరం సహకరించాలని కోరటం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిసిసి ప్రెసిడెంట్ నూతి సత్యనారాయణ రీజోనెన్స్ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీధర్ సెంచరీ విద్యాసంస్థల డైరెక్టర్ డివిఎస్ ప్రభాకర్ రావు మాధవి లత సంక్షేమ సంఘం సభ్యులు పంది మల్లయ్య ముత్తి నేని నాగేశ్వరావు పాల్వాయి వెంకటేశ్వరరావు లయన్ గ్రేట్ క్లబ్ మెంబర్స్ పెసర ప్రభాకర్ రెడ్డి నాగిరెడ్డి గోకుల్ కృష్ణ ట్రస్ట్ ఫౌండర్ కనక బండి విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీ నాయకులు టెలికం డైరెక్టర్ ఉమ్మనేని కృష్ణ గన్నోజు గోవిందమ్మ ఝాన్సీ సమీరా స్నేహితులు రామచంద్రయ్య శ్రీవాణి కుటుంబ సభ్యులు నాగేంద్రమ్మ సత్యవతి అరుణాదేవి కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## ఏడాదికోసారి గుండెను పరీక్షించుకోవాలి



**ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ దయావాసు**

**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** ప్రతిఒక్కరూ ఏడాదికోసారి గుండెను పరీక్షించుకోవాలని హైదరాబాద్ మెడికవర్ ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ దయావాసు అన్నారు. బుధవారం వనపర్తిలో మాట్లాడుతూ పదేళ్లు పైబడిన వారందరూ మూడేళ్లకోసారి పూర్తి బాడి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. 70 శాతం గుండె రక్తనాళాలు బ్లాక్ అయితేనే స్టంట్ కు వెళ్లాలన్నారు. ఈసీజీ, టుడీకే, స్కానిం గ్, ఎంజోగ్రామ్ కు వెళ్లాలన్నారు. దమ్ము, గుండె దడ, చమటలు పట్టడం జరిగితే వెంటనే వైద్యులను సంప్రందించాలని సూచించారు. వనపర్తిలోని రెండు రోజులు గుండెకు సంబంధించి చికిత్స కోసం శ్రీ మాణిక్ హాస్పటల్లో చూడడం జరుగుతుందన్నారు.

## అరెస్టు చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలి

**సిపిఐ పార్టీ నేలకొండపల్లి మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** అర్ధరాత్రి జర్నలిస్టులను భయభ్రాంతులకు గురిచేసి అక్రమంగా అరెస్టు చేయటాన్ని నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.నిన్న నేలకొండపల్లిలో ఆయన మాట్లాడుతూ పండుగ పూట కుటుంబ సభ్యులతో గడపకుండా జర్నలిస్టులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఏమైనా తీవ్రవాదులా అర్ధరాత్రి అరెస్ట్ తీవ్రంగా ఖండించారు. మీడియా స్వేచ్ఛ పై దాడి చేయడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవటమేనని అన్నారు.

## సంబరాల సంక్రాంతి

**విజేతలకు బహుమతులు**

**ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**ఖమ్మం, అక్షిత బ్యూరో :** సంక్రాంతి పర్వదినం సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తోట రామారావు తన ధర్మపత్ని,48వ డివిజన్ కార్పొరేటర్ గోవిందమ్మతో కలిసి ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఖమ్మం సారథినగర్ రామాలయం సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ఈ పోటీలకు మహిళామణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరై పోటీలలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, ముగ్గుల పోటీల నిర్వాహకులు తోట రామారావు-గోవిందమ్మ పుణ్య దంపతులను,వారి కుమారులు రమేష్,డాక్టర్ లక్ష్మణ్, కుటుంబ సభ్యులను అభినందించారు.హాజరైన వారందరికి ఎంపీ రవిచంద్ర భోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చిన్నారి నృత్య ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.పోటీలలో పాల్గొన్న, కార్యక్రమానికి హాజరైన మహిళామణులకు ఎంపీ వద్దిరాజు,మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, బీఆర్ఎస్ నాయకులు





ఆర్జేసీ కృష్ణ,పగడాల నాగరాజు, కిరణ్, తోట రామారావు,కార్పోరేటర్ గోవిందమ్మలు చీరల్ని బహుకరించారు.

## ఎండిఆర్టీ అవార్డు అందుకున్న పసుమర్తి లావణ్య



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి కి చెందిన పసుమర్తి లావణ్య కు ఇన్సూరెన్స్ రంగం లో అత్యున్నత మైన ఎండిఆర్టీ ను టాటా లైఫ్ ఇన్సూరెన్స్ నుండీ అందుకున్నారు. ప్రతి ఇన్సూరెన్స్ ఏజెంట్ కల ఎండిఆర్టీ అవార్డు అందుకోవాలని కోరుకుంటారు. తక్కువ సమయం లో టాటా లైఫ్ ఇన్సూరెన్స్ లో టార్గెట్ అచీవ్ అవ్వటం తో టాటా లైఫ్ ఇన్సూరెన్స్ హెడ్ అఫ్ ఏజెన్సీ భరణి చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం బ్రాంచ్ మేనేజర్ శ్రీధర్ బామ్ రమేష్ శ్వేత ఇర్ఫాన్ చీఫ్ బిజినెస్ అసోసియేట్ శ్రీకాంత్ పార్టనర్ రామ్ గోపి ముకుంద్ బిజినెస్ అసోసియేట్ పసుమర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు. పసుమర్తి లావణ్య మాట్లాడుతు ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరికి ఆర్థిక భద్రత ఇన్సూరెన్స్ రూపం లో ఉండాలని సుమారు 10 వేల కుటుంబాలకు ఇన్సూరెన్స్ కల్పించాలి అని ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు.

## జిల్లా పద్మశాలి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** సిద్ధిపేట జిల్లా పద్మశాలి సమాజము అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్ ఆదేశాను సారం, బుధవారం చేర్యాల పట్టణంలోని శ్రీ మార్కండేయ హనుమాన్ దేవాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ ఆడెపు చంద్రయ్య, జిల్లా కార్యదర్శి దూడము వెంకటేశము, జిల్లా సభ్యులు నాగుల వెంకటేశము ఆధ్వర్యంలో జిల్లా పద్మశాలి నూతన క్యాలెండరును సభ్యుల సమక్షంలో ఆవిష్కరించడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజములోని పేదవారికి అందుబాటులో ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేవిధంగా పని చేస్తామని తెలిపారు. అనంతరం నూతనంగా ఉప సర్పంచులుగా ఎన్నికైన గురుజకుంట ఉప సర్పంచ్ మలిపెద్ది మురళి, చుంచన కోట ఉప సర్పంచ్ వట్టిపల్లి ఆగయ్య, ను ఘనంగా సన్మానించడమైనది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఆడెపు నరేందర్, పద్మశాలి యువజన సంఘము అధ్యక్షులు ఆడెపు మహేష్, కార్యదర్శి గొనె శివకుమార్, కోశాధికారి ఆడెపు మహేష్, కో ఆర్డినేటర్ నాగుల ఏశ్వంత్, మల్లేషమ్, పవన్, శ్రీనివాస్, రవీందర్, పరమాత్మ, నరేష్, మోహన్, సంతోష్, శ్రీనివాస్, శ్రీధర్, మరియు సుంచన కోట, ముత్యాల పద్మశాలి సంగం సభ్యులు సభ్యులతోపాటు 150 పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.

# రైతుల పంటల పండుగ సంక్రాంతి...

### కాంగ్రెస్ మంత్రుల చెడు ఆలోచనలు భోగి మంటల్లో కాలిపోవాలి.....

### మాజీ మంత్రి,సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి.....



**సూర్యాపేట , అక్షిత ప్రతినిధి :** రైతుల పంటలు, చిన్నారుల పతంగులు,మహిళలు ముగ్గులు మేళవించి మురిసే పండుగనే మకర సంక్రాంతి అని మాజీ మంత్రి సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.బుధవారం బోగి పండుగ సందర్బంగా జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో 45 వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ ఆధ్వర్యంలో జరిగిన బోగి మంటల వేడుకల్లో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తో కలిసి పాల్గొని అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోగి మంటల్లో



అందరి చెడు ఆలోచనలు తొలగిపోవాలని,ప్రతి ఇంటా సిరి సంపదలతో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.

ఈ పండుగ ప్రత్యేకతలో చిన్నారులు ఎగుర వేసే పతంగుల్లో పలు జాగ్రత్తలు పాటిస్తూ పతంగులు ఎగుర వేయాలని సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న చెడు ఆలోచనలు ఈ భోగి మంటల్లో మాడి మస్సై పోవాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో గత రెండేళ్లుగా ప్రజా వ్యతిరేకపాలన సాగుతోందనీ, రాష్ట్ర అభివృద్ధి పట్ల,సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆ పార్టీ పాలకుల తీరు ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా ఉందని,ఈ పాలనలో అరాచకాలు,అక్రమాలు తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. రాష్ట్ర మంత్రుల అనుసరిస్తున్న చెడు ఆలోచనలు కూడా ఈ భోగి మంటల్లో కాలిపోవాలని అన్నారు.ఈ ఏడాది నుంచైనా రాష్ట్రంలో మంచి పరిపాలన కొనసాగాలని మనమంతా ఆకాంక్షిద్దామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

### రేగడి చిలుకమర్రిలో ఘనంగా సిపిఎల్ 4

# క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా కొందరు మండలం రేగడి చిలుకమర్రి గ్రామంలో సిపిఎల్?4 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏనుబోతుల శ్వేత శివారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో వ్యవహరిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డిప్యూటీ సర్పంచ్ జమాల్పూర్ నందులాల్, వార్డ్ సభ్యులు ఎం. కుమార్, బి. మల్లారెడ్డి, ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి, ఎం. నందిని రాకేష్, పి. స్వప్న రమేష్, బి. లక్ష్మీ రాములు పాల్గొన్నారు.అలాగే గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ ఎం. బుచ్చయ్య, మాజీ డిప్యూటీ సర్పంచ్ ఎన్. బుగ్గ రాములు, ఎన్. బాలయ్య, బి. హరీశ్వర్ రెడ్డి, కె. నరసింహారెడ్డి, జి. వెంకట్ రెడ్డి, జి. ప్రవీణ్, ఎడ్ల రవి పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు.టోర్నమెంట్‌లో నాలుగు జట్లు పోటీపడుతుండగా, జట్ల కెప్టెన్లు జి. నవీన్, పి. రాజు, ఎం. రాకేష్, ఎన్. కృష్ణారెడ్డి ఉన్నారు. గ్రామ యువకులు, చిన్నారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి: ?20,000 రెండవ బహుమతి: ?10,000 మొదటి బహుమతిని గ్రామ సర్పంచ్ ఏనుబోతుల శ్వేత శివారెడ్డి, రెండవ బహుమతిని డిప్యూటీ సర్పంచ్ జమాల్పూర్ నందులాల్ అందజేస్తారని నిర్వాహకులు తెలిపారు. గ్రౌండ్ వర్క్ నిర్వహణలో మన్క కుమార్, బుచ్చమ్మ హరీశ్వర్ రెడ్డి, బుచ్చమ్మ మల్లారెడ్డి, పొన్న శేఖర్ రెడ్డి, ఎం. జంగయ్య, జమాల్పూర్ బంధులాల్ విశేష కృషి చేశారు.క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యతను పెంపొందిస్తాయని వక్తలు పేర్కొన్నారు.

# శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి



**తిరుమలగిరి(సాగర్),అక్షిత న్యూస్:** మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో దేవస్థాన కమిటీ, ఆలయ పూజారి చిలకమర్రి మురళిదరాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరైన నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే స్వామి వారికి తలంబ్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థాన కమిటీ చైర్మన్ శాగం నాగిరెడ్డి ఎమ్మెల్యే జైవీర్ రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని అందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తిరుమలగిరి సర్పంచ్ పగడాల పున్నమ్మ, సైదులు యాదవ్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు శాగం పెద్దిరెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్ ,శాగం రాఘవరెడ్డి ,జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ ,తేలపోలు శేఖర్, చిక్కం సోమిరెడ్డి ,నల్లబోతు సైదులు, రాపోలు సోమయ్య ,శాగం అంజిరెడ్డి, జ్వాల నరసింహారావు, నేతి శంకరయ్య ,షేక్ రహీం, అనుముల అంజి, మహేశ్వరం శ్రీలత, రాంబాబు, ముక్కమాల పార్వతమ్మ, అంజయ్య, ఈగల ఝాన్సీ, ఎల్లయ్య దంపతులు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# తొగర్రాయిలో గ్రామంలో కొలువై ఉన్న సమ్మక్క సారక్కల దేవాలయం

## భక్తుల కోరికలు నెరవేరుస్తూ కొంగుబంగారంగా సమ్మక్క సారక్కలు

## గుడికి ప్రజాప్రతినిధులు దాతలు సహకరించాలి

## దేవాలయ పూజారి గవిని సైదమ్మ



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ మండల పరిధిలోని తొగరాయి గ్రామంలో భక్తుల కోరికలు తీరుస్తూ కొంగుబంగారంగా కొలువై స్వయంగా వెలసిన కోయదేవతలు సమ్మక్క సారక్కల దేవాలయానికి భక్తులు వచ్చి తమ కోరికలు కోరుకొని ముడుపులు కట్టిన వారికి కోరికలు నెరవేరుతున్నాయని దేవాలయ పూజారి గవిని సైదమ్మ అన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నుండి ఆంధ్ర మరియు ఉమ్మడి జిల్లాల నుండి ప్రజలు వస్తున్నారని దేవాలయంలో నిద్రలు చేస్తూ పెళ్లి కాని వారు పిల్లలు లేనివారు ముడుపులు కట్టి తమ కోరికలు నెరవేరిన తరువాత అమ్మవారికి మొక్కుకున్న పూజలు చెల్లిస్తున్నారని దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు గుడికి దాతలు ప్రజాప్రతినిధులు కల్పించాలని ఆలయ చైర్మన్ గవిని సైదమ్మ అన్నారు .వివిధ గ్రామాల నుండి భక్తులు ఎక్కువగా బుధ గురువారాల్లో వచ్చి తమ కోరికలు కోరుకొని మోక్కుకుంటున్నారని నమ్మిన వారిని అమ్మ చల్లంగా చూస్తుందని పూజారి సైదమ్మ తెలిపారు

# హత్యకు గురైన నెట్ బాల్ నేషనల్ ప్లేయర్ ఎస్.కె నాగూర్ భాష కు ఘన నివాళి అర్పించిన ముస్లిం మైనార్టీ నాయకులు



**నాగార్జునసాగర్ - అక్షిత ప్రతినిధి:** నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీకి చెందిన నెట్ బాల్ నేషనల్ క్రీడాకారుడు ఎస్.కె నాగూర్ భాష (21) గత సంవత్సరం జనవరి 14వ తారీఖున హత్యకు గురైన విషయం విధితమే, హత్య కు గురై సంవత్సరం గడుస్తున్న దోషులకు ఇంతవరకు శిక్ష పడకుండా తమ కళ్ళముందే తిరుగుతున్నారని మృతుని కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆవేదనకు గురవుతున్నారు. ఈరోజు ఉదయం హిల్ కాలనీ మెయిన్ బజార్ లో ముస్లిం మైనారిటీ సభ్యులు, అఖిలపక్షం ఆధ్వర్యంలో నాగూర్ భాషకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని, నిందితులు ఎంతటి వారైనా విడవకుండా కఠిన శిక్ష విధించాలని అప్పుడే నాగూర్ భాష ఆత్మకు శాంతి కలుగుతుందని అన్నారు. నాగుర్ భాష కుటుంబ సభ్యులు మాట్లాడుతూ దోషులు ఎంతటి వారైనా శిక్ష పడే వరకు విడిచి పెట్టేది లేదని తమ న్యాయ పోరాటం కొనసాగుతుందని చేతికి అంది వచ్చిన కొడుకుని పోగొట్టుకుని తల్లడిల్లుతున్న తల్లి ఆవేదన మరొక కుటుంబానికి కలగకుండా దోషులకు కఠిన శిక్ష పడే వరకు తమ పోరాటం ఆగదని తెలిపారు. తమకు కష్ట కాలంలో వెన్నంటి ఉన్న ముస్లిం మైనార్టీ సభ్యులకు, నాగూర్ భాషా స్నేహితులకు, అఖిలపక్ష నాయకులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు తమ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సభ్యులు రఫీ అస్గర్ సమీర్ షరీఫ్ షబ్బీర్ నజీర్ గాని జానీ మస్తాన్ రఫీ (హ్యూమన్ రైట్స్ ), మాజీ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ రమేష్ జి, చంద్రమౌళి, మూడో వార్డు మాజీ కౌన్సిలర్ శిరీష మోహన్ నాయక్, టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ జిల్లా నాయకులు మక్సుద్, నకరికంటి సైదులు బిజెపి ఎస్సీ మోర్చా నాయకులు రాందాస్, నాగూర్ భాష స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ డివిజన్ ఎం.ఎ నగర్ లో ఘనంగా రామ ప్రభు ఆధ్వర్యంలో రంగోలి..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం.ఎ నగర్‌లో ప్రజానాయకుడు అట్టేపల్లి రామప్రభు ఆధ్వర్యంలో రంగోలి (ముగ్గుల పోటీ) కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సుమారు 200 మంది మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని, తమ సృజనాత్మకతను అందమైన ముగ్గుల రూపంలో ప్రదర్శించారు. మహిళలను ప్రోత్సహించడం, సంప్రదాయ కళలను పరిరక్షించడం, అలాగే కాలనీలో సామాజిక ఐక్యతను మరింత బలపరచడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రతిభ చూపిన మహిళలకు మూడు బెస్ట్ ప్రైజులు, అలాగే రెండు కాంప్లిమెంటరీ ప్రైజులు అందజేయడం జరిగింది. అదేవిధంగా, కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ చీరలు పంపిణీ చేయడం ద్వారా అట్టేపల్లి రామప్రభు మహిళల పట్ల తన అభిమానం, గౌరవాన్ని చాటుకున్నారు. ఈసందర్భంగా అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ, మహిళలే సమాజానికి వెన్నెముక అని, వారి సంక్షేమం, సాంస్కృతిక కార్యక్రమాలు ఎం.ఎ నగర్ అభివృద్ధి కోసం తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని తెలిపారు. ఎం.ఎ నగర్‌లో ప్రజలతో నిత్యం మమేకమై, ప్రజాసేవలో ముందుండే నాయకుడిగా అట్టేపల్లి రామప్రభు కార్యక్రమాలకు స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమానికి స్థానిక మహిళలు, కాలనీ వాసులు మియాపూర్ డివిజన్ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా జరుపుకున్నారు.

# భక్త రామదాసు జయంతి ఉత్సవాలకు డిప్యూటీ సీఎం భట్టికి ఆహ్వాన పత్రిక అందజేసిన ఉత్సవ కమిటీ సభ్యులు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఈనెల 23,24,25, తేదీలలో నేలకొండపల్లి లో భక్త రామదాసు జయంతి ఉత్సవాలు జరగనున్న సందర్భంగా ఖమ్మం వెళ్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కి ఆహ్వాన పత్రికను కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాదు రాధాకృష్ణమూర్తి పెండ్యాల గోపాలకృష్ణమూర్తి నంచర్ల దేవి ప్రసాద్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజని పాలేరు నియోజకవర్గం సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సంసాద్ క్రీడా మహోత్సవం పోస్టర్ ఆవిష్కరణ




**నాంపల్లి, అక్షిత న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలో క్రీడా పోటీలు నిర్వహించాలన్న పిలుపుమేరకు బుధవారం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి నర్సింహా ఆధ్వర్యంలో నాంపల్లి మండల కేంద్రంలో మండలంలోని వివిధ గ్రామాల క్రీడాకారుల నుంచి కబడ్డీ టీం లను నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 18 నుండి మునుగోడు నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీలు నాంపల్లి వ్యవసాయ మార్కెట్ లో జరుగుతాయి అని యువకులు ఎక్కువ టీం రావాలని పిలుపు నిచ్చారు. క్రీడలు మానసిక ప్రశాంతతకు దోహదపాడుతాయని 17 సాయంత్రం 5 గంటల వరకు టీంలు నమోదు చేసుకోవాలన్నారు. ఆతరువాత డ్రా తీయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, ప్రధాన కార్యదర్శి పొలాగోని శ్రీకాంత్, పంగ ఈశ్వర్, కామిశెట్టి శ్రీను, మరుపాకుల శివ,వల్లపు కోటేష్, నాంపల్లి శివ,పొలగోనినాగరాజు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# యువకులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి... రూరల్ సీఐ రాజశేఖర్...



**సూర్యాపేట అక్షిత ప్రతినిధి :** చైతన్య వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా భక్తల్లాపురం గ్రామంలో క్రీడలు నిర్వహించడం అభినందనీయమని సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. రాజశేఖర్ అన్నారు.ఆయన బుధవారం జిల్లాలోని పెన్ పహాడ్ మండలం భక్తుల్లాపురంలో షటిల్ పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఐ రాజశేఖర్ మాట్లాడుతూ క్రీడలు దేహ ధారుడ్యానికే కాదు మానసిక ప్రశాంతకు ఉపయోగపడతాయని అన్నారు. యువత ఆట పాటల్లోనే ఉండాలని,కొందరు యువకులు మాత్రం మత్తు పానీయాలకు అలవాటు పడి ఉజ్వల భవిష్యత్తును బుగ్గి పాలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అందరూ బాగా కస్టపడి చదువుకొని కుటుంబాలకు,సమాజానికి ఎంతో పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని సూచించారు. సంక్రాంతి సందర్భంగా జరుగుతున్న సాంస్కృతిక సంబరాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా చూసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ వాడపల్లి నరసింహ రావు,పెన్ పహాడ్ ఎస్ఐ గోపికృష్ణ,పెన్ పహాడ్ మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, చైతన్య వేదిక కన్వీనర్ నెమ్మాది వేంకటేశ్వర్లు,నెమ్మాది వెంకటేశ్వర్లు,యర్రంశెట్టి ఉపేందర్,జుట్టుకొండ గణేష్, బుస్సా రామయ్య,క్రాంతి, గోపాల్ దాస్ శ్రీరాములు, నెమ్మాది కృష్ణ,ఇరుగు రమేష్, గంగారపూ శ్రీను,బుస్సా శరత్, నీలాల సాయి,మచ్చ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# 'శాతవాహన'కు శాశ్వత హాల్టింగ్ కల్పించాలి

## ఎంపీ బలరాం నాయక్‌కు టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి వినతి

## త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఎంపీ హామీ



**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** నియోజకవర్గంలోనే ఏకైక రైల్వే స్టేషన్ అయిన నెక్కొండలో శాతవాహన సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలును శాశ్వతంగా నిలపాలని టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం నర్సంపేట పర్యటనకు వచ్చిన మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్‌ను మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి రంజిత్ రెడ్డి వినతిపత్రం అందజేశారు.

?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ కేంద్రమైన నర్సంపేటతో పాటు చుట్టుపక్కల మండలాల ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులకు నెక్కొండ రైల్వే స్టేషనే ప్రధాన ఆధారమని వివరించారు. గతంలో ఉన్న తాత్కాలిక హాల్టింగ్‌ను ప్రయాణికుల రద్దీ దృష్ట్యా వెంటనే శాశ్వత హాల్టింగ్‌గా మార్చాలని ఎంపీని కోరారు. ప్రతిరోజూ వేలాది మంది ఈ స్టేషన్ నుండి హైదరాబాద్, విజయవాడ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారని, శాతవాహన రైలు ఇక్కడ శాశ్వతంగా ఆగడం ప్రజలకు ఎంతో అవసరమని రంజిత్ రెడ్డి ఎంపీకి వివరించారు.

దీనిపై ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ.. నెక్కొండ రైల్వే స్టేషన్ సమస్యను రైల్వే బోర్డు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, అతి త్వరలోనే శాశ్వత హాల్టింగ్ వచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సమ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్యా తిరుమల్, నాయకులు కొనిజెటి బిక్షపతి, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించాలి

## యువత అన్ని రంగాల్లో ముందుండాలి

## రైతు సంఘం నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి

**వలిగొండ /అక్షిత న్యూస్:** గ్రామీణ స్థాయి క్రీడలకు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ను కేటాయించడంలో పూర్తిగా విఫలం అయ్యాయని రైతు సంఘం జిల్లా నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు అన్నారు. బుధవారం పులిగిల్ల గ్రామంలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ వాలీబాల్ క్రీడలలో వారు ప్రారంభించి మాట్లాడుతూ

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ స్థాయి





క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడలకు ప్రత్యేక బడ్జెట్లు కేటాయించడంలో విఫలమయ్యాయని ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప గ్రామస్థాయి క్రీడలకు గుర్తింపు ఇవ్వడంలో ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించడంలో చిన్న చూపు చూపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలలో అనేకమంది యువత క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ మట్టిలో మాణిక్యాలగా ఉన్న కనీసం పాలక ప్రభుత్వాలు మాత్రం వారిని ప్రోత్సహించి ఉన్నత స్థాయికి తీసుకురావడంలో ప్రత్యేక దృష్టి పెట్టడం లేదని వారు అన్నారు. గతంలో బిఆర్ఎస్ ప్రస్తుతం కాంగ్రెస్ గ్రామీణ స్థాయి క్రీడల పట్ల తమ వైఖరిని చెప్పడంలో విఫలమయ్యాయని వారు అన్నారు. ప్రభుత్వాలు వెంటనే గ్రామీణ స్థాయి యువతను ప్రోత్సహించి క్రీడల పట్ల ఆసక్తి కలిగే విధంగా వారిని ప్రోత్సహించాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు సిర్పంగి స్వామి గ్రామ సర్పంచ్ పల్లెర్ల అనుష మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి నాయకులు వాకిటి వెంకటరెడ్డి మారబోయిన నరసింహ బుగ్గ చంద్రమౌళి వేముల ఆనంద్ అమరేందర్ ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ నాయకులు వడ్డమాను మధు వేముల జ్యోతిబాసు మారబోయిన ప్రశాంత్ సతీష్ వేముల అనిల్ తదితరులు పాల్గొన్నారు